Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

బుధవారం 16 ఏప్రిల్ 2025

ఎడిటర్: నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 42
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar


# పార్టీ గీత దాటొద్దు

- మంత్రివర్గ విస్తరణపై నిర్ణయాన్ని అధిష్ఠానం ఫ్రీజ్ చేసేసింది
- ఇక దీనిపై ఎవరు ఏమి మాట్లాడినా ఉపయోగం ఉండబోదు
- ఏదైనా చెప్పుకోవాలంటే అధిష్ఠానం వద్దకు వెళ్లి చెప్పుకోండి
- మే 1 నుంచి 15 రోజులపాటు ఎమ్మెల్యేలతో ముఖాముఖి
- మళ్లీ గెలిచేందుకు ఏం చేయాలో నివేదికలు సిద్ధం చేసుకోండి
- వాటిని పరిశీలించి నిధులిస్తాం.. పథకాలపై ప్రచారం చేయండి
- భారత్ సదస్సుకు రాహుల్, ప్రియాంక.. బాధ్యత మంత్రులదే
- ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు పరిష్కారం చూపించాం
- కులగణన, వర్గీకరణ, ఇందిరమ్మ ఇళ్లు.. గొప్ప నిర్ణయాలు
- ప్రజల్లోకి తీసుకెళ్లండి.. సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి
- కుల గణన, వర్గీకరణ.. గొప్ప గొప్ప నేతలే చేయలేదు: భట్టి



హైదరాబాద్, శుభ తెలంగాణ

"మంత్రివర్గ విస్తరణపై నిర్ణయాన్ని అధిష్ఠానం ఫ్రీజ్ చేసేసింది. ఇక, దీనిపై ఎవరు ఏమి మాట్లాడినా ఉపయోగం ఉండబోదు. ఏదైనా చెప్పుకోవాలంటే అధిష్ఠానం దగ్గరకు వెళ్లి చెప్పుకోండి. అంతే తప్ప.. పార్టీ లైన్ దాటి ఎవరూ మాట్లాడవద్దు" అని కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. పార్టీ లైన్ దాటకుండా ఓపిగ్గా ఉంటే.. సమీకరణాలు కలిసొచ్చి అవకాశాలు వాటంతట అవే వస్తాయని చెప్పారు. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ మేరకు ఆయన స్పష్టత ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలోని నోవాటెల్ హోటల్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఎక్కడికి వెళితే అక్కడ కాబోయే మంత్రి ఎవరన్నది ప్రకటించి వస్తున్నాడు. అది ఆయన పరిధిలోని అంశం కాదు. అది ఆయన స్థాయి కాదు" అని వ్యాఖ్యానించారు. క్రమశిక్షణ కలిగిన నాయకులుగా పార్టీ లైన్లోనే మాట్లాడాలని, పార్టీ బతికితేనే అందరమూ బతుకుతామని స్పష్టం చేశారు. మీరు ఎవరి గురించి మాట్లాడుతున్నారో.. వారు కూడా ఏమీ - మిగతా 2లో



## తమిళనాడుకు స్వయం ప్రతిపత్తి

- జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ
- కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై సమగ్ర అధ్యయనానికే...
- అసెంబ్లీలో సీఎం స్టాలిన్ ప్రకటన

3



## సిద్ధరామయ్యకు బిగిసిన ఉచ్చు

- ముడా కేసు దర్యాప్తును కొనసాగించండి
- మే 7లోగా నివేదికివ్వండి లోకాయుక్తకు ప్రజా ప్రతినిధుల కోర్టు ఆదేశం




## హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌పై చార్జిషీట్

- చార్జిషీట్‌పై ఈ నెల 25న న్యాయస్థానంలో విచారణ
- రూ. 2,000 కోట్ల ఆస్తులను కాజేయడానికి కుట్ర జరిగిందన్న ఈడీ
- ఆ ఆస్తుల విలువ ప్రస్తుతం రూ.5,000 కోట్లు ఉంటుందని వెల్లడి
- ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని కాంగ్రెస్ మండిపాటు

ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో దాఖలు చేసిన ఈడీ 3

## ఓటర్ల డేటా ఎందుకివ్వరు?





- ఈసీ తీరు పూర్తిగా.. అనుమానాస్పదం
- మండిపడ్డ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు
- ఈసీ ప్రతినిధులతో సమావేశం తూతూమంత్రమేనంటూ ధ్వజం
- ఈవీఎంలపై అన్నీ అనుమానాలే టాంపరింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు
- పోలింగ్ శాతాల్లోనూ అనూహ్య తేడాలు..
- రాత్రికల్లా భారీగా పెరుగుతున్నాయి
- ఈసీ విశ్వసనీయతకే పెనుసవాలు..
- ఏ ప్రశ్నకూ భేటీలో బదులు రాలేదు
- సీనియర్ అడ్వొకేట్ ప్రశాంత్ భూషణ్

3లో



## ఈసారి మంచి వానలే

**సాధారణం కంటే అధిక వర్షపాతం**
**భారత వాతావరణ విభాగం అంచనా**

హైదరాబాద్, శుభ తెలంగాణ

భారత వాతావరణ విభాగం వ్యవసాయ రంగానికి శుభవార్తనందించింది. వచ్చే వానకాలంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు పడతాయని మంగళవారం వెల్లడించింది. తెలంగాణతోపాటు మరాఠ్వాడా ప్రాంతంలో ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదవుతుందని, తమిళనాడులోని అధిక ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలలో మాత్రం సాధారణంకంటే తక్కువ వర్షపాతం ఉంటుందని అంచనా వేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావం ఉండే జూన్ నుంచి సెప్టెంబర్ నెలల మధ్య కాలంలో సంచిత వర్షపాతం 105 శాతం ఉండవచ్చని భూవిజ్ఞాన మంత్రిత్వశాఖ కార్యదర్శి ఎం రవిచంద్రన్ పేర్కొన్నారు. నైరుతి రుతుపవనాలు జూన్ ఒకటిన ప్రారంభమై సెప్టెంబర్ 30న ముగుస్తాయని తెలిపారు. - మిగతా 2లో

### ఇప్పుడు ఎన్నికలు జరిగినా

## కాంగ్రెస్ చిత్తే

- రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలగొడితే బీజేపీకేం లాభం?
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అసదుద్దీన్ ఒవైసీనే బిగ్‌బాస్
- ఆ పార్టీలతో బీజేపీకి దోస్తీ ఉందన్నవాళ్లను చెప్పుతో కొట్టండి
- మీడియా చిట్‌చాట్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్, శుభ తెలంగాణ

రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోయే విధంగా క్షేత్రస్థాయి పరిస్థితులున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 'తొందరపడి తెలంగాణలో ప్రభుత్వాన్ని కూలగొట్టం. సర్కార్‌కు ఇంకా మూడున్నరేళ్లకు పైగా గడువు ఉంది. ఇక్కడ ప్రభుత్వాన్ని కూలగొడితే బీజేపీకి లాభం ఎంటి? ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని అందరికీ తెలుసు'అని వ్యాఖ్యానించారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో మీడియా ప్రతి నిధులతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ... భూముల విక్రయం, అప్పులు చేయడం, మద్యం అమ్మడం ద్వారానే ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనే ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో - మిగతా 2లో

# పార్టీ లైన్ దాటొద్దు

-మొదటిపేజీ తరువాయి

చేయలేరని పార్టీ నేతలకు చెప్పారు. తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం పార్టీ లైన్లోనే పని చేస్తామని, పార్టీని కాదని ఏమీ చేయలేమని తేల్చి చెప్పారు. పదవి దక్కకపోయినా అద్దంకి దయాకర్ పార్టీ లైన్లోనే ఉంటూ వచ్చారని, అన్ని సమీకరణలు కలిసొచ్చి ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు అవకాశం దక్కిందని వివరించారు. పార్టీ లైన్లోనే ఓపిగ్గా ఉన్నందున.. ఆయనకు ఎమ్మెల్సీ ఇవ్వాలన్న భావనకు అందరూ వచ్చారని, ఆయనలాగే అందరూ పార్టీ లైన్ దాటకుండా ఓపిగ్గా ఉండాలని హితవు పలికారు.

**ఎమ్మెల్యేలను కలుస్తా..!**

వచ్చే నెల ఒకటో తేదీ నుంచి 15 రోజులపాటు పార్టీ ఎమ్మెల్యేలతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తానని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆయా నియోజక వర్గాల్లో మళ్లీ గెలవాలంటే ఏయే పనులు చేయాలో నివేదికను సిద్ధం చేసుకుని ఉండాలన్నారు. ముఖాముఖి భేటీల్లో ఆయా నివేదికలను పరిశీలించి పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. అలాగే, మే ఒకటో తేదీ నుంచి జూన్ 2 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. వాటికి తాను హాజరవుతానని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని అన్నారు. ఇక, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.5 కోట్ల చొప్పున నిధులను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీఎల్పీ సమావేశంలో వెల్లడించినట్లు తెలిసింది. వచ్చే నెల నుంచి నిధుల విడుదల కార్యక్రమం ఉంటుందని చెప్పినట్లు సమాచారం. కాగా.. ఇటీవల ఎమ్మెల్సీలుగా ఎన్నికై సీఎల్పీ సమావేశంలో తొలిసారిగా పాల్గొన్న విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లకు సన్మానం... అభినందన కార్యక్రమం జరిగింది. ఇక, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల్లో కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు మాత్రమే సీఎల్పీ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

**భారత్ సదస్సుకు రాహుల్, ప్రియాంక**

ఈనెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న భారత్ సదస్సుకు ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ హాజరు కానున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సదస్సును విజయవంతం చేసే బాధ్యతను మంత్రులు తీసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న ఎమ్మెల్యేలకూ బాధ్యతలు అప్పగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సూచించారు.

# చార్జీల పేరుతో కోతలు

వరంగల్

అధిక ధర ఆశ చూపి రైతులను తమ వద్ద వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించేలా రప్పించి.. తర్వాత చార్జీల పేరుతో కోతలు పెడుతూ రైతులకు కుచ్చుటోపి పెడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలో వ్యాపారులు కొందరు మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయకుండా మార్కెట్ బయట వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు తెర లేపారు.మార్కెట్లో వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులకు కిందటి రోజు లభించిన ధరలకు క్వింటాలుకు 100 నుండి 200 రూపాయలు అధికంగా చెల్లిస్తామని మార్కెట్ కు వ్యవసాయ ఉత్పత్తులు తీసుకువచ్చే వాహనాలను మార్గమధ్యలోనే అడ్డుకొని తమ ట్రేడింగ్ కంపెనీలు, మిల్లులకు తీసుకెళు తున్నారు. అధిక ధర ఆశతో వారికి సరుకులను విక్రయించడానికి మొగ్గు చూపిందే తడువు వెంటనే సదరు వాహనాన్ని వే బ్రిడ్జి కాంటా పై తూకం వేయించి తీసుకురావాలని చెబుతున్నారు.వే బ్రిడ్జి తూకం చార్జీ 50 రూపాయలు రైతే చెల్లించి తూకం వేయించి సదరు వ్యాపారికి చెందిన మిల్లు, ట్రేడింగ్ కంపెనీ వద్దకు వాహనాన్ని తీసుకు వెళ్ళగానే అక్కడ నేరుగా లిఫ్ట్ చేయిస్తున్నారు. వే బ్రిడ్జి లో నిర్దేశించిన వే మెంట్ ప్రకారం ప్రకారం ముందుగా నిర్ణయించిన ధరతో లెక్క చూసి రైతుకు డబ్బులు చెల్లించకుండా 30 కిలోలు తరుగు కింద మినహాయించుకుని, ఆ తరువాత బస్తాలకు లెక్క గట్టి ఒక్కో బస్తాకు దడువాయి, హమాలీ, కూలీ పేరుతో 16 నుంచి 25 రూపాయల వరకు చార్జీల పేరుతో కోత పెట్టి డబ్బులు చెల్లిస్తున్నారు.ఎక్కడ కూడా కార్మికుల ప్రమేయం లేకుండానే రైతే నేరుగా తాను పండించిన పంటను ట్రాక్టర్ లేదంటే ఇతర వాహనాల్లో తీసుకువచ్చి వే బ్రిడ్జి కాంట వేయించి ట్రేడర్ వద్దకు తీసుకువచ్చి దిగుమతి చేస్తుండగా చార్జీల పేరుతో మినహాయింపులు చేసుకోవడం విశేషం.దీనికి తోడు నగదు చెల్లింపులు చేస్తున్నామని విక్రయించిన వ్యవసాయ ఉత్పత్తుల విలువలో ఒక శాతం నగదు మినహాయించుకుంటున్నారు. అటు చేయని పనికి చార్జీలు, తరుగు పేరుతో 30 కిలోలు, నగదు చెల్లింపు పేరుతో ఒక శాతం కోత పెడుతుండడంతో ముందు చెప్పిన అధిక ధర.. అన్నదాతకు.. అల్లికి అల్లి.. సున్నకు సున్న.. అన్న చందంగా మారుతోంది. గ్రామాల నుండి కేసముద్రం మార్కెట్ కు వ్యవసాయ ఉత్పత్తులు తీసుకువచ్చే వాహనాల డ్రైవర్లకు కొందరు ట్రేడర్లు మామూళ్ళు ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నేరుగా తమ వద్దకే వ్యవసాయ ఉత్పత్తులను తీసుకువచ్చి రైతుకు నచ్చజెప్పి తమకు విక్రయించేలా సహకరించిన డ్రైవర్లకు 150 నుండి 200 రూపాయలు చెల్లిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.మామూళ్లకు ఆశపడ్డ డ్రైవర్లు కొందరు నేరుగా సదరు ట్రేడింగ్ కంపెనీ వద్దకే వ్యవసాయ ఉత్పత్తులను తీసుకువెళ్లి ఇక్కడైతే మంచి ధర లభిస్తుంది వెంటనే డబ్బులు ఇస్తారని రైతులకు నచ్చజెప్పి సరుకులను డంపు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు తగ్గిస్తున్న వ్యాపారులు, నేరుగా కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 'రాస్తామాల్' పేరుతో మార్కెట్ కు చెల్లించాల్సిన పన్ను చెల్లింపులు చేస్తున్నారు. 2023 – 24 సంవత్సరంలో 'రాస్తా మాల్' ద్వారా మార్కెట్ ఆదాయం 95 లక్షల రూపాయలు రాగా, 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో కోటి 17 లక్షలకు పెరగడం, అదే సమయంలో కేసముద్రం మార్కెట్ 'గంజ్' ఆదాయం గత ఏడాది రెండు కోట్ల 88 లక్షలు రాగా, ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు కోట్ల 42 లక్షలకు పడిపోవడం మార్కెట్ బయట పెరిగిన కొనుగోళ్ల తీరుకు సాక్ష్యంగా నిలుస్తోంది.

ప్రచారం మినహా చర్యలు లేవు

మార్కెట్ బయట వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయకుండా నిలువరించాల్సిన మార్కెట్ కమిటీ, అధికారులు ఇటీవల దిద్దుబాటు చర్యలు చేపట్టామని ప్రకటించినప్పటికీ కేవలం కంటి తుడుపుగా ఆటోల ద్వారా గ్రామాల్లో మార్కెట్లోనే సరుకులు విక్రయించాలని ప్రచారం చేయడం మినహా మార్కెట్ బయట కొనుగోలు నిలువరించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ జాతీయ ఎలక్ట్రానిక్ మార్కెటింగ్ విధానం ఈ – నామ్ పరిధిలో కొనసాగడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జాతీయస్థాయిలో విశిష్ట సేవలకు 'బెస్ట్ ఎక్సలెన్సీ' అవార్డు అందుకున్నది. అటువంటి మార్కెట్ లో రోజురోజుకు సరుకుల రాబడి తగ్గిపోయి మార్కెట్ ప్రతిష్ట, ప్రభావం కోల్పోయే పరిస్థితికి చేరువవుతోందనే విమర్శలు వస్తున్నాయి.

# వనామీ.. ధర పెరగదేమి!

అమలాపురం

అమెరికా సుంకాల కొరడాను తాత్కాలికంగా వెనక్కి తీసుకున్నా.. నిలిచిపోయిన ఎగుమతులు మొదలైనా.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని వనామీ రొయ్యల రైతుల వెతలు వీడలేదు. సుంకాల పేరుతో రాత్రికి రాత్రి ప్రతి కౌంట్‌కు రూ.40 నుంచి రూ.60 వరకు రొయ్యల ధరలు తగ్గించిన ఎగుమతిదారులు.. ఇప్పుడు కేవలం రూ.10 నుంచి రూ.20 వరకు మాత్రమే పెంచడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోనే 23 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోందని అంచనా. ప్రస్తుతం సుమారు 13 వేల ఎకరాల్లో మే 15 లోపు ఇంచుమించు తొలి పంట దిగుబడి రైతులకు అందుతుంది. అమెరికా సుంకాల సంక్షోభం వీడడంతో పాత ధరలు వస్తాయని వనామీ రైతులు ఆశలు పెట్టుకున్నారు. యూరప్ మార్కెట్ నుంచి అధికంగా ఆర్డర్లు రావడంతో ఫిబ్రవరి మొదటి వారంలో వనామీకి రికార్డు స్థాయి ధరలు దక్కాయి. 30 కౌంట్ (కేజీకి 30 రొయ్యలు) ధర కేజీ రూ.470 వరకు, 40 కౌంట్ ధర రూ.415కు పెరిగింది. స్థానికంగా రొయ్యల పట్టుబడి మొదలైనప్పటి నుంచి వ్యాపారులు నెమ్మదిగా ధరలు తగ్గిస్తూ వచ్చారు. అమెరికా సుంకాలు ప్రకటించే సమయానికి 30 కౌంట్ ధర రూ.460 వరకు తగ్గించారు. సుంకాల ప్రకటన తరువాత ఒకేసారి కేజీకి రూ.60 తగ్గించి రూ.400 చేశారు. 40 కౌంట్ ధర రూ.415 నుంచి రూ.390కి తగ్గించగా, సుంకాల ప్రకటన తరువాత రూ.310కి కుదించారు. ఇలా ప్రతి కౌంట్‌కు ధరను భారీగా తగ్గించేశారు. 50 కౌంట్ ధర రూ.350 నుంచి రూ.320కి, 60 కౌంట్ ధర రూ.320 నుంచి రూ.280కి, 70 కౌంట్ ధర రూ.290 నుంచి రూ.250కి, 80 కౌంట్ ధర రూ.260 నుంచి రూ.230కి, 90 కౌంట్ ధర రూ.240 నుంచి



రూ.210కి తగ్గించేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో కేజీ రూ.250 ఉన్న 100 కౌంట్ సుంకాల విధించిన తరువాత రూ.190కి తగ్గించారు.

**టారిఫ్ వాయిదా పడినా..**

అమెరికా సుంకాల విధింపును మూడు నెలల పాటు వాయిదా వేసింది. దీంతో వనామీ రొయ్యల ఎగుమతులు మొదలయ్యాయి. పరిస్థితులు సానుకూలంగా మారడంతో పాత ధరలు వస్తాయని రైతులు ఆశించారు. కానీ.. పెంపు మాత్రం స్వల్పంగా ఉంది. 30 కౌంట్‌కు ఏకంగా రూ.60 వరకు ధర తగ్గించిన ఎగుమతిదారులు.. ఇప్పుడు కేవలం రూ.25 మాత్రమే పెంచారు. 40 కౌంట్‌కు రూ.60 వరకు తగ్గించి ఇప్పుడు రూ.30 వరకు పెంచారు. 50 కౌంట్‌కు రూ.50 తగ్గించి ఇప్పుడు కేవలం రూ.20, 60 కౌంట్‌కు రూ.40 తగ్గించి ఇప్పుడు రూ.20 చొప్పున పెంచి చేతులు దులుపుకున్నారు..

## ఈసారి మంచి వానలే

-మొదటిపేజీ తరువాయి

సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం 30 శాతం ఉన్నదని, సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం 33 శాతం ఉన్నదని, అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం 26 శాతం ఉన్నదని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర చెప్పారు. దేశంలో 1971–2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండేదని పేరొన్నారు. ఎల్‌నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడితే.. వర్షాకాలంలో సాధారణం కంటే తకువ స్థాయిలో వర్షాలు పడతాయి. ఈసారి భారత్‌లో ఆ తరహా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్, లద్దాఖ్, తమిళనాడు, బీహార్‌తోపాటు ఈశాన్య రాష్ట్రాలలో ఈ వర్షాకాలంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో సాధారణం నుంచి అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఎండ వేడిమి పెరిగిందని, పలు చోట్ల వడగాలులు వీస్తున్నాయని ఫలితంగా విద్యుత్తు గ్రిడ్‌లు ఫెయిల్ అవుతున్నాయని అన్నారు.

## 'ఏం చేస్తున్నదో ఆ బాలికకు తెలుసు!'

## పోక్సో కేసు నిందితుడికి బాంబే హైకోర్టు బెయిల్

15 ఏండ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి, పోక్సో కేసులో జైలులో ఉన్న నిందితునికి బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2020లో నవీ ముంబైకి చెందిన బాలిక యూపీ యువకుడిని ప్రేమించి.. అతనితో కలిసి పారిపోయింది. 10 నెలల తరువాత బాలిక గర్భంతో ఇంటికి తిరిగి వచ్చింది. దీంతో బాలిక తండ్రి ఆ యువకుడిపై పోక్సో కేసు పెట్టాడు. ఇప్పుడు నిందితుని బెయిల్ పిటిషన్ కోర్టు ముందుకు రాగా, బాంబే హైకోర్టు ఇరు వర్గాల వాదనలు విన్న తర్వాత.. 'బాలిక మైనర్ అయినప్పటికి ఇష్ట ప్రకారమే యువకుడితో వెళ్లింది. తాను ఏం చేస్తుందో ఆమెకు అవగాహన ఉంది' అని వ్యాఖ్యానిస్తూ బెయిల్ మంజూరు చేసింది.

## ఇప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ చిత్తే

-మొదటిపేజీ తరువాయి

చెట్ల కూల్చివేత, భూమి చదునుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పలు ఉల్లంఘనలకు పాల్పడిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. అర్ధరాత్రి ఫ్లడ్‌లైట్లు పెట్టి చెట్లు నరికిన పరిస్థితి గతంలో ఎక్కడా జరగలేదని, ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తూ ప్రధాని మోదీ విమర్శిస్తారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ అంశంలో ఎవరో ఏఐతో చేసిన నకిలీ ఫొటోలు సోషల్‌మీడియాలో పెట్టారని మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. హెచ్‌సీయూ అంశంపై గతంలో తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టుబడి ఉన్నానని, ఈ విషయంలో కేసులు ఎదుర్కొనేందుకు కూడా సిద్ధమేనని ప్రకటించారు. ఈ భూముల విక్రయం వెనక బీజేపీ ఎంపీ ఉంటే, అతడి పేరు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు అసదుద్దీన్ బిగ్‌బాస్**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ బిగ్‌బాస్ అని, ఆయనే ఈ రెండు పార్టీలను నియంత్రిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఈ నెల 19న వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో భూబకాసురులు నిరసనలు నిర్వహిస్తున్నారని ఎంఐఎం సభను ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. ముస్లింల ప్రార్థనా మందిరాలకు వక్ఫ్ బోర్డుకు సంబంధం లేదని పేర్కొన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీనే గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర కార్పొరేటర్లను కూడా కలిసి ఓట్లు అడుగుతామని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన, టీడీపీతో కలిసి పోటీచేసే ఆలోచనే లేదని స్పష్టంచేశారు. ఒంటరిగానే పోటీచేసి మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని తెలిపారు. ఇకపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో బీజేపీకి దోస్తీ ఉందని ఎవరైనా అంటే చెప్పుతో కొట్టాలని ప్రజలకు సూచించారు.

## గొర్రెల పంపిణీ స్కామ్ కేసు..

## విచారణ వేగవంతం..



హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీ స్కామ్ కేసు లో మళ్లీ కదలిక వచ్చింది. కేసులో విచారణను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ వేగవంతం చేసింది. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బుధవారం ఈడీ విచారణకు హాజరుకానున్నారు. గొర్రెల స్కీమ్‌లో రూ. 700 కోట్లు అవినీతి జరిగిందంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. గతంలోనే ఏసీబీ పలువురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించింది. ఏసీబీ కేసు ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసింది. ఇప్పటికే గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలు ఈడీ అధికారులు తెప్పించుకున్నారు. కాగా ఇవాళ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను అధికారులు విచారించనున్నారు. గొర్రెల పంపిణీ విధివిధానాలతో పాటు ప్రభుత్వ నిధుల చెల్లింపునకు సంబంధించిన వివరాలను సేకరించనున్నారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అక్రమాలను మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో చోటుచేసుకున్న అక్రమాలపై ఏసీబీ విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. గొర్రెల కొనుగోళ్ల పేరిట రూ.700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ కేసులో పెద్దఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకు ఉండడంతో ఈడీ రంగంలోకి దిగింది. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలంటూ ఇప్పటికే గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్యకు హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయం లేఖ రాసింది. జిల్లాల వారీగా లబ్ధిదారుల వివరాలు, అడ్రస్, కాంటాక్ట్ సెల్ నంబర్లు, బ్యాంకు ఖాతా నంబరు, బ్యాంకు పేరు, బ్రాంచి పేరు తదితర వివరాలను ఇవ్వాలని కోరింది. జిల్లాలవారీగా లబ్ధిదారులకు గొర్రెలు అమ్మిన యజమానుల పూర్తి వివరాలు కూడా సమర్పించాలని స్పష్టం చేసింది. గొర్రెలు, మేకల సహకార అభివృద్ధి సంస్థకు సంబంధించిన ఏ బ్యాంకు ఖాతా నుంచి నిధులు బదిలీ చేశారు.. బ్యాంకు– బ్రాంచి వివరాలు ఏమిటి.. జిల్లాలవారీగా లబ్ధిదారులు తమ వాటా ధనాన్ని ఏ బ్యాంకు ఖాతా నుంచి ఏ బ్యాంకు ఖాతాకు జమ చేశారు.. ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలు, రవాణా చేసిన వాహనాలు, గొర్రెల యూనిట్ల వివరాలు కూడా ఇవ్వాలని కోరింది. కాగా హైదరబాద్‌లో బుధవారం తెల్లవారుజాము నుంచి మరో సారి ఈడీ సోదాలు చేపట్టింది. నాలుగు ప్రాంతాల్లో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. ప్రముఖ పారిశ్రామికవేత్త ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు చేస్తోంది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# పిల్లలు కిడ్నాపైతే ఆస్పత్రి లైసెన్స్ రద్దు: సుప్రీం



**న్యూఢిల్లీ**

ఏదైనా ఆస్పత్రి నుంచి పసికందు అపహరణకు గురైతే నిర్లక్ష్యానికి శిక్షగా ఆ ఆస్పత్రి లైసెన్స్‌ను రద్దుచేయాలని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అంతర్రాష్ట్ర నవజాత శిశువుల కిడ్నాప్ రాకెట్‌లో సూత్రధారులైన 13 మంది నిందితులకు అలహాబాద్ హైకోర్టు గతంలో ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేస్తూ జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం మంగళవారం అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు, హైకోర్టులకు కీలక ఉత్తర్వులిచ్చింది. "దేశవ్యాప్తంగా అన్ని హైకోర్టులు, జిల్లా కోర్టులు పెండింగ్‌లో ఉన్న పిల్లల కిడ్నాప్‌లు, అక్రమ రవాణా కేసులపై తక్షణం దృష్టిపెట్టాలి. ట్రయల్ కోర్టుల్లోని కిడ్నాప్‌ల కేసుల వివరాలు తెప్పించుకోవాలి. ఈ మేరకు మేం సర్క్యులర్ జారీ చేసిన ఆరు నెలల్లోపు ట్రయల్ కోర్టుల్లో ఈ కేసుల విచారణ కచ్చితంగా పూర్తవ్వాలి. అవసరమైతే కేసులను ప్రతిరోజూ విచారించండి. విచారణ పూర్తవగానే హైకోర్టులు మాకు నివేదించాలి" అని ధర్మాసనం సూచించింది.

**సిఫార్సులను రాష్ట్రాలు అమలుచేయాలి**

"మానవుల అక్రమ రవాణా ముఖ్యంగా ఆస్పత్రుల్లో నవజాత శిశువులు, బహిరంగ ప్రదేశాల్లో చిన్నారుల కిడ్నాప్ ఉదంతాల నివారణలో రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాల్లో తీవ్ర లోపాలున్నట్లు భారతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్(బర్డ్) గుర్తించింది. 2023 ఏప్రిల్ 12వ తేదీన బర్డ్ ఇచ్చిన నివేదికను రాష్ట్రాలు కూలంకషంగా పరిశీలించాలి. నివేదికలోని ప్రతి అంశాన్ని, చేసిన ప్రతి సిఫార్సును రాష్ట్రాలు తప్పక పాటించాలి. మా ఆదేశాలను తూ.చ.తప్పకుండా అమలుచేయండి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉండొద్దు" అని సుప్రీంకోర్టు ఆదేశించింది.

**తీవ్రమవుతున్న కిడ్నాప్‌లు**

"కిడ్నాపర్ల చెర నుంచి విముక్తి పొందిన చిన్నారులను బాలల ఉచిత, నిర్బంధ విద్య,2009 చట్టం ప్రకారం స్కూళ్లలో చేర్పించండి. వాళ్ల విద్యావసరాలు తీర్చండి" అని సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. " కిడ్నాపర్ల పంథా మారింది. వినూత్న మార్గాల్లో అపహరణ నేరాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి నిందితులకు అలహాబాద్ హైకోర్టు అత్యంత నిర్లక్ష్యంగా బెయిల్ మంజూరుచేయడం నిజంగా బాధపడాల్సిన విషయం. ఈ నిర్లక్ష్య ధోరణి కారణంగా ఇలాంటి మరెందరో నిందితులు బయటికొచ్చి పత్తాలేకుండా పారిపోతున్నారు. దీంతో కేసుల్లో పురోగతి ప్రశ్నార్థకంగా మారుతోంది. కనీసం ఆ నిందితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారానికి ఒకసారైనా హాజరయ్యే హైకోర్టు షరతును విధిస్తే బాగుండేది. ఈ కేసుల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ వైఖరి సైతం విస్మయం కల్గిస్తోంది. హైకోర్టు ఈ కేసులో బెయిల్ ఇస్తే ఇంతకాలమైనా యూపీ సర్కార్ ఎందుకు బెయిల్‌ను సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించలేదు?. ఈ కేసు తీవ్రతను రాష్ట్రప్రభుత్వం ఏమాత్రం అర్థంచేసుకోలేదు" అని సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. బాధితులు, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని యోగి సర్కార్‌ను ఆదేశించింది. నిందితులను రెండు నెలల్లోపు పట్టుకోవాలని ఆదేశించింది.

# తమిళనాడుకు స్వయం ప్రతిపత్తి



**చెన్నై**

రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం బలవంతంగా లాక్కొంటోందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఆరోపించారు. రాష్ట్రాలకు అధికారాలు, హక్కులు కావాల్సిందేనని తేల్చిచెప్పారు. కేంద్రం పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడుకు స్వయంప్రతిపత్తి(అటానమీ) సాధించే దిశగా ఆయన సంచలన నిర్ణయం తీసుకున్నారు. స్వయంప్రతిపత్తిపై అధ్యయనం చేసి, ప్రభుత్వానికి సిఫార్సులు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. స్టాలిన్ మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రాల చట్టబద్ధమైన హక్కులకు పరిరక్షించుకోవడానికి, కేంద్ర%–%రాష్ట్రాల మధ్య సంబంధాలను మరింత మెరుగుపర్చుకోవడానికే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టంచేశారు. రాష్ట్రాల హక్కులను హరిస్తున్న పరిస్థితులు దాపురించాయని, దీనికి సంబంధించి రాజ్యాంగంలోని నిబంధనలను పునఃసమీక్షించాలని చెప్పారు. కేంద్ర%–%రాష్ట్ర సంబంధాలపై అమల్లో ఉన్న విధానాలు, చట్టాలు, సహకార సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం ప్రకారం కేంద్రం, రాష్ట్రాలను సమానంగా సృష్టించినట్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పారని గుర్తుచేశారు. పరస్పరం సహకరించుకోవాలి తప్ప ఒకదానిపై మరొకటి ఆధిపత్యం చెలాయించడానికి వీల్లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు, అధికారాలను క్రమంగా నీరుగారుస్తూ పెత్తనం సాగిస్తోందని, రాజ్యాంగం సూచించిన సున్నితమైన సమతూకాన్ని దెబ్బతీస్తోందని ఆక్షేపించారు. బలహీనమైన రాష్ట్రాలతో బలమైన కేంద్రాన్ని నిర్మించడం సాధ్యం కాదన్నారు. సరిగ్గా 50 ఏళ్ల క్రితం తమిళనాడుకు స్వయంప్రతిపత్తి కోరుతూ అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు.  ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని స్వయంప్రతిపత్తిపై స్టాలిన్ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

**రెండేళ్లలోగా పూర్తిస్థాయి నివేదిక**

ఉన్నత స్థాయి కమిటీలో అశోక్‌వర్ధన్ షెట్టీ, ఎం.నాగనాథన్‌ను సభ్యులుగా నియమిస్తున్నట్లు స్టాలిన్ వెల్లడించారు. కేంద్ర%–%రాష్ట్ర సంబంధాలపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, స్వయంప్రతిపత్తి సాధనపై సిఫార్సులు చేస్తుందని అన్నారు. 2026 జనవరి నాటికి మధ్యంతర నివేదిక, రెండేళ్లలోగా పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని చెప్పారు. స్టాలిన్ ప్రకటనను విపక్ష అన్నాడీఎంకే నేతలు తప్పుపట్టారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో చేరి అధికారం పంచుకున్నప్పుడు స్వయంప్రతిపత్తి గురించి ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు.

# ఓటర్ల డేటా ఎందుకివ్వరు?

**న్యూఢిల్లీ**

కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై పలు పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మండిపడ్డాయి. ఎన్నికల నిర్వహణలో పారదర్శుకతకు సంస్థ పూర్తిగా తిలోదకాలిస్తోందంటూ ధ్వజమెత్తాయి. "ఓటింగ్‌కు సంబంధించి పౌరులందరికీ తెలియాల్సిన గణాంకాలను అడిగినా బయటపెట్టడం లేదు. ఎన్నికల ప్రక్రియలో భారీ అవకతవకలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఈసీ తీరుతో నానాటికీ బలపడుతున్నాయి" అంటూ దుయ్యబట్టాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల శాతానికి సంబంధించిన పూర్తి గణాంకాలను బయట పెట్టాల్సిందిగా అవి చిరకాలంగా డిమాండ్ చేస్తుండటం తెలిసిందే.  ఈ విషయమై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్)తో పాటు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా తదితరులు సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు కూడా దాఖలు చేశారు. 2019 ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓట్లకు సంబంధించి 17సీ పార్ట్%–%1 తాలూకు ప్రతులన్నింటినీ వెల్లడించేలా ఈసీని ఆదేశించాలని కోరారు. దీనిపై తొలుత ఈసీని సంప్రదించాల్సిందిగా గత నెల కోర్టు వారికి సూచించింది.
దాంతో ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఆహ్వానం ఆ మేరకు మంగళవారం సమావేశం జరిగింది. ఏడీఆర్ ప్రతినిధులతో పాటు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ ప్రశాంత్ భూషణ్, మొయిత్రా తదితరులు భేటీలో పాల్గొన్నారు. తమ డిమాండ్లను మరోసారి ఈసీ ప్రతినిధుల ముందుంచారు. అనంతరం వారంతా మీడియాతో మాట్లాడారు. ఈసీ తీరుపై పెదవి విరిచారు. తమ డిమాండ్లకు ఎలాంటి సానుకూల స్పందనా రాలేదంటూ ఆక్షేపించారు.

**సీఈసీ, ఈసీ ఎక్కడ: భూషణ్**

సీఈసీ గానీ, ఎన్నికల కమిషనర్లు గానీ భేటీలో పాల్గొనకపోవడాన్ని ప్రతినిధులు తీవ్రంగా తప్పుబట్టారు. "ఏదో అత్యున్నత న్యాయస్థానం సూచించింది గనుక తప్పలేదన్నట్టుగా వ్యవహరించారు. భేటీకి కేవలం ఈసీ ప్రతినిధులను పంపి సరిపెట్టారు. సంస్థ విశ్వసనీయతకు సంబంధించిన అతి కీలకమైన సమస్య విషయంలో వారి చిత్తశుద్ధి ఏపాటిదో దీన్నిబట్టే తేలిపోతోంది. అయినా సుప్రీంకోర్టుపై గౌరవంతో మా అనుమానాలన్నింటినీ ఈసీ ప్రతినిధుల ముందుంచాం. 2019 లోక్‌సభ ఎన్నికల ఓటింగ్ శాతానికి సంబంధించిన డేటాలో చాలా అవకతవకలున్నట్టు వారి దృష్టికి తీసుకెళ్లాం. వాటిపై సమాధానాలు కోరాం. ఫాం 17(సి), 20 వంటివాటిని వెబ్‌సైట్లో అందరికీ అందుబాటులో ఉంచాల్సిందిగా సూచించాం. ఇది ఈసీ విశ్వసనీయతకే పెనుసవాలు అన్న వాస్తవాన్ని అర్థం చేసుకోవాల్సిందిగా కోరాం. కానీ వారినుంచి సానుకూల స్పందనే లేదు" అంటూ ప్రశాంత్ భూషణ్ పెదవి విరిచారు. దీనిపై తమ తదుపరి వాదనలను ఇక సుప్రీంకోర్టు ముందే ఉంచుతామని స్పష్టం చేశారు. ఓటింగ్ సంబంధిత డేటాను ఎన్నికల ఏజెంట్లకు అందించడంలో లేని అభ్యంతరం వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయడానికి ఎందుకని ఆయన ప్రశ్నించారు. "ఓటింగ్ విషయంలో తప్పిదాలు, అవకతవకలు జరుగుతున్నాయని, ఈవీఎంల టాంపరింగ్ జరుగుతోందని దేశవ్యాప్తంగా ఇప్పటికే చాలా అనుమానాలున్నాయి. అవి వాస్తవమేనంటూ దేశ విదేశాలకు చెందిన పలువురు ప్రముఖులు గళమెత్తుతున్నారు. ఈసీ ప్రవర్తన ఆ అనుమానాలకు మరింతగా బలం చేకూరుస్తోంది" అంటూ భూషణ్ దుయ్యబట్టారు.

**2024లోనూ అవకతవకలు: మొయిత్రా**

2019లోనే గాక 2024 లోక్‌సభ ఎన్నికల విషయంలో కూడా ఓటింగ్‌కు సంబంధించి భారీ అవకతవకలు జరిగాయని మొయిత్రా ఆరోపించారు. "గత రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ చాలా నియోజకవర్గాల్లో ఈవీఎంలలో నమోదైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు పొంతనే లేదు. సాయంత్రం దాకా ఉన్న పోలింగ్ శాతాలు రాత్రికల్లా అనూహ్యంగా భారీగా పెరిగిపోయాయి. చాలాచోట్ల ఈ పెరుగుదల ఏకంగా 20 శాతం దాకా ఉంది" అని గుర్తు చేశారు. ఫలితంగా ప్రస్తుతం ఈసీ విశ్వసనీయత ఎన్నడూ లేనంతగా అడుగంటిందని విమర్శించారు. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల విషయంలో ఈసీ పూర్తిగా అప్రతిష్టపాలైందన్నారు. "మేం కోరుతున్నది రహస్య వివరాలేమీ కాదు. దేశప్రజలందరికీ వాటిని తెలుసుకునే హక్కుంది. అంతేకాదు, వాటిని తెలుసుకుని తీరాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది" అని ఆమె స్పష్టం చేశారు.

## ఈసారి మంచి వానలే

-మొదటిపేజీ తరువాయి

సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం 30 శాతం ఉన్నదని, సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం 33 శాతం ఉన్నదని, అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం 26 శాతం ఉన్నదని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర చెప్పారు. దేశంలో 1971–2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండేదని పేరొన్నారు. ఎల్‌నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడితే.. వర్షాకాలంలో సాధారణం కంటే తకువ స్థాయిలో వర్షాలు పడతాయి. ఈసారి భారత్‌లో ఆ తరహా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్, లద్దాఖ్, తమిళనాడు, బీహార్‌తోపాటు ఈశాన్య రాష్ట్రాలలో ఈ వర్షాకాలంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో సాధారణం నుంచి అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఎండ వేడిమి పెరిగిందని, పలు చోట్ల వడగాలులు వీస్తున్నాయని ఫలితంగా విద్యుత్తు గ్రిడ్‌లు ఫెయిల్ అవుతున్నాయని అన్నారు.

## హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌పై చార్జిషీట్

**న్యూఢిల్లీ**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఇతర నిందితులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జిషిట్ దాఖలు చేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శామ్ పిట్రోడా, సుమన్ దూబే, సునీల్ భండారీతోపాటు యంగ్ ఇండియా, డాటెక్స్ మెర్కండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలను చార్జిషిట్‌లో నిందితులుగా చేర్చింది. రూ.2,000 కోట్ల విలువైన నేషనల్ హెరాల్డ్ ఆస్తులను దోచుకోవడానికి కుట్ర జరిగిందని, ప్రస్తుతం వాటి విలువ రూ.5,000 కోట్లు ఉంటుందని ఈడీ స్పష్టంచేసినట్లు సమాచారం. ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలను ఈడీ గతంలో పలుమార్లు విచారించింది. వారిపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం మాత్రం ఇదే మొదటిసారి.  మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్‌ఏ)లోని వేర్వేరు సెక్షన్ల కింద ఈ నెల 9వ తేదీన ఈ చార్జిషీట్‌ను ఈడీ దాఖలు చేసింది. ఇందులో నంబర్%–%1గా సోనియా గాంధీ, నెంబర్%–%2గా రాహుల్ గాంధీ పేర్లను ప్రస్తావించింది. ఈడీ చార్జిషీట్‌ను పరిశీలించిన ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే దీనిపై తదుపరి విచారణను ఈ నెల 25వ తేదీకి వాయిదా వేశారు. మరోవైపు ఇదంతా రాజకీయ కక్ష సాధింపు అని కాంగ్రెస్ ఆరోపించింది.

**సుబ్రమణ్యా స్వామి ఫిర్యాదుతో..**

నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించి రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ ఇప్పటికే అటాచ్ చేసింది. వాటిని స్వాదీనం చేసుకుంటామని చెబుతూ ఆయా ఆస్తుల్లో ఉంటున్నవారికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో 2021లో ఈడీ విచారణ ప్రారంభమైంది. 2014 జూన్ 26న బీజేపీ నాయకుడు సుబ్రమణ్యా స్వామి దాఖలు చేసిన ప్రైవేట్ ఫిర్యాదును ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ పరిగణనలోకి తీసుకున్నారు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఈడీ దర్యాప్తు చేపట్టింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు మోతీలావ్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్ తదితరులు నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని ఈడీ ఆరోపిస్తోంది. నిందితులపై దర్యాప్తు చేపట్టడాన్ని సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయని పేర్కొంది. కోర్టులు ఆ పిటిషన్లను కొట్టివేశాయని, దర్యాప్తునకు అనుమతించాయని గుర్తుచేసింది.

**సత్యమేవ జయతే: జైరామ్ రమేశ్**

ఈడీ చార్జిషిట్‌పై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ వేధింపులపై తాము మౌనంగా ఉండే ప్రసక్తే లేదని, కచ్చితంగా పోరాడుతామని స్పష్టంచేశారు. సత్యమేవ జయతే అంటూ మంగళవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. హెరాల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వ ప్రాయోజిత నేరమని విమర్శించారు. ప్రధాని, హోంమంత్రి బెదిరించాలని చూస్తే బెదిరిపోయే వారు ఎవరూ లేరని తేల్చిచెప్పారు. మరోవైపు సోనియా, రాహుల్‌పై చార్జిషిట్‌కు వ్యతిరేకంగా బుధవారం ఈడీ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఏఐసీసీ పిలుపునిచ్చింది.

**ఏమిటీ నేషనల్ హెరాల్డ్ కేసు?**

నేషనల్ హెరాల్డ్ వార్తా పత్రికను 1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించారు. ఈ పత్రికను అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ప్రచురించింది. 2008లో ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో పత్రిక మూతపడింది. నేషనల్ హెరాల్డ్‌కు దేశ రాజధాని ఢిల్లీతోపాటు ప్రధాన నగరాల్లో విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. 2010లో యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఏర్పాటైంది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున వాటాలు ఉన్నాయి. రూ.2,000 కోట్లకుపైగా విలువైన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులను 2012లో యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కేవలం రూ.50 లక్షలకు కొట్టేసిందని బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి ఆరోపించారు. దీనిపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు.

## సిద్ధరామయ్యకు బిగిసిన ఉచ్చు



**బెంగళూరు**

కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు ప్రజాప్రతినిధుల కేసులు విచారించే ప్రత్యేక కోర్టులో ఉచ్చు బిగిసింది. మైసూ రు నగరాభివృద్ధి ప్రాధికార(ముడా) ఇంటి స్థలాల కేటాయింపు కేసు దర్యాప్తును కొనసాగించాలని లోకాయుక్తను ప్రజాప్రతినిధుల కేసుల కోర్టు ఆదేశించింది. ఈ కేసులో సిద్ధరామయ్య, ఆయన కు టుంబసభ్యుల తప్పిదం లేదని లోకాయుక్త ప్రాథమిక చార్జ్‌షీట్(బి–రిపోర్ట్)లో పేర్కొంది. దీన్ని వ్యతిరేకించిన సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ ప్రజాప్రతినిధుల కోర్టును ఆశ్రయించారు. లోకాయు క్త దర్యాప్తు సరిగా లేదని అభ్యంతరం తెలిపారు. దర్యాప్తులో వదిలేసిన అంశాలను కోర్టు దృష్టికి తెచ్చారు. సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. లోకాయుక్త బి–రిపోర్టును అంగీకరించవద్దని విన్నవించారు. దీనిపై విచారణ జరిపిన ప్రజాప్రతినిధుల కోర్టు న్యాయాధికారి సంతోష్ గజానన్ భట్ ముడా కేసులో విచారణ కొనసాగించాలని మంగళవారం లోకాయుక్తను ఆదేశించారు. ప్రాథమిక చార్జిషీట్ ఆధారంగా నిర్ణయం తీసుకోలేమని, సమగ్ర నివేదికతో చార్జ్‌షీట్ దాఖలు చేసిన తర్వాతనే నిర్ణ యం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈడీ అభ్యంతరాల పిటిషన్ దాఖలు చేయవచ్చునని సూచించారు. మే 7లోగా సమగ్ర దర్యాప్తు నివేదికను సమర్పించాలని లోకాయుక్తకు సూచించారు. అప్పటివరకు ఈడీ తనిఖీలపై స్టే ఉంటుందని తెలిపారు. దీంతో బి–రిపోర్టు ఆధారంగా ప్రజాప్రతినిధుల కోర్టులో ఉపశమనం పొందవచ్చునని భావించిన సీఎం సిద్ధరామయ్యకు షాక్ తగిలింది.

## శాంతించిన బంగారం..
# హైదరాబాద్‌లో తులం ఎంత పలుకుతుందంటే..?



బంగారం ధరలు శాంతిస్తున్నాయి. ఇటీవల రికార్డుస్థాయికి చేరిన ధరలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. తాజాగా మంగళవారం సైతం ధర స్వల్పంగా తగ్గింది. ఆభరణాల వ్యాపారులు, రిటైలర్ల నుంచి డిమాండ్ తగ్గడంతో ధర రూ.100 తగ్గింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం 99.9 శాతం ప్యూరిటీ గోల్డ్ ధర రూ.100 తగ్గి తులానికి రూ.90,450కి చేరింది. ఇక 99.5 శాతం ప్యూరిటీ గోల్డ్ వరుసగా నాలుగో సెషన్‌లో తగ్గింది. రూ.100 తగ్గడంతో తులం ధర రూ.90వేలకు దిగివచ్చింది. ఇక వెండి ధర సైతం రూ.500 తగ్గి కిలో రూ.లక్షకు చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ కమోడిటీ అనలిస్ట్ సౌమిల్ మాట్లాడుతూ.. యూఎస్ డాలర్ ట్రెజరీ దిగుబడల కారణంగా బంగారం ధరలు పెరిగాయని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ బంగారం ఔన్సుకు 12.56 డాలర్లు పెరిగి.. 3,023.60కి చేరుకుంది. కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనాత్ చైన్వాలా మాట్లాడుతూ.. వాణిజ్య యుద్ధం భయాలు తగ్గడంతో బంగారం ధర ఔన్స్‌కు 3,020 డాలర్లకు చేరుకుందన్నారు. అయితే, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం తగ్గుదల పరిమితం కావొచ్చని పేర్కొన్నారు. ఇక హైదరాబాద్ బంగారం ధరల విషయానికి వస్తే.. 22 క్యారెట్ల గోల్డ్ రూ.300 తగ్గి తులానికి రూ.81,850 పలుకుతున్నది. ఇక 24 క్యారెట్ల ధర రూ.330 తగ్గి.. తులం రూ.89,290కి చేరింది. ఇక కిలో వెండి రూ.1.10లక్షలు పలుకుతున్నది. పొరుగు రాష్ట్రమైన ఏపీలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## మీరు ఇంకా మీ పాన్-ఆధార్‌ను లింక్ చేయలేదా..?
## ఏప్రిల్ 1 నుండి ఇవి అందవు..!

డివిడెండ్‌లు అనేది ఒక కార్పొరేషన్ తన వాటాదారులకు చేసే చెల్లింపులు, సాధారణంగా కంపెనీ




లాభాల నుండి తీసుకోబడుతుంది. ఈ చెల్లింపులు కంపెనీ ఆదాయాలలో కొంత భాగాన్ని దాని పెట్టుబడిదారులకు వారి యాజమాన్యానికి బహుమతిగా పంపిణీ చేస్తాయి. అయితే ఏప్రిల్ 1 నుంచి నిబంధనలలో మార్పులు జరుగనున్నాయి.. ఇప్పుడు 2025-26 కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడానికి కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి ప్రారంభమవుతుంది. అనేక నియమాలు కూడా మారబోతున్నాయి. ఇది కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేస్తుంది. మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావం చూపే మార్పులు ఏవో తెలుసుకుందాం.

డివిడెండ్ రాదు: మీరు ఇంకా మీ పాన్, ఆధార్‌ను లింక్ చేయకపోతే ఏప్రిల్ 1, 2025 నుండి మీకు డివిడెండ్‌లు రావడం ఆగిపోతుంది. దీని తర్వాత డివిడెండ్‌లు, మూలధన లాభాల నుండి టీడీఎస్ తగ్గింపు కూడా పెరుగుతుంది. ఇది మాత్రమే కాదు, ఫారం 26%ూూ% లో మీకు ఎటువంటి క్రెడిట్ లభించదు.

### డివిడెండ్ అంటే ఏమిటి?

డివిడెండ్ అంటే ఒక కంపెనీ తన పెట్టుబడిదారులకు చెల్లించే చెల్లింపు. మీరు వారికి చెల్లించే కంపెనీలో స్టాక్ కలిగి ఉంటే మీరు డివిడెండ్ పొందవచ్చు. డివిడెండ్‌లు తరచుగా త్రైమాసికానికి చెల్లిస్తుంటాయి.

మ్యూచువల్ ఫండ్స్, డీమ్యాట్ ఖాతాలు: మ్యూచువల్ ఫండ్స్, డీమ్యాట్ ఖాతాల నియమాలు చాలా కఠినంగా మారుతున్నాయి. బ్యాంకింగ్ కాని ఆర్థిక సంస్థల కోసం సెబీ రూపొందించిన కొత్త నియమాలు అమలు కానున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం.. అందరు వినియోగదారులు వారి కేవైసీని, నామినీ సృష్టించిన అన్ని వివరాలను తిరిగి ధృవీకరించవలసి ఉంటుంది. మీరు ఇలా చేయకపోతే, మీ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.

యూపీఐ పనిచేయదు: దేశంలో పెరుగుతున్న ఆర్థిక మోసాలను తగ్గించడానికి, %చీూజ×% ఏప్రిల్ 1, 2025 నుండి యూపీఐ నియమాలలో పెద్ద మార్పు చేయబోతోంది. మీరు యూపీఐ ఉపయోగిస్తున్న బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిన మొబైల్ నంబర్ చాలా కాలం పాటు నిష్క్రియంగా ఉంటే, అటువంటి %ఖూ× ×ణ% ఏప్రిల్ 1 నుండి మూసివేయనుంది.

పన్ను విధానంలో కూడా మార్పులు: మీరు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుని, ఇప్పుడు పాత పన్ను విధానానికి తిరిగి వెళ్లాలనుకుంటే, మీరు ఈ మార్పులను కూడా చేయవచ్చు. మీరు పన్ను దాఖలు చేసే సమయంలో పాత పన్ను విధానాన్ని ప్రకటించకపోతే వ్యవస్థ స్వయంచాలకంగా మిమ్మల్ని కొత్త పన్ను విధానంలో ఉంచుతుంది.

## ఆర్థిక బిల్లు 2025కు లోక్‌సభ ఆమోదం..
# డిజిటల్ పన్ను రద్దు: నిర్మలా సీతారామన్

2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్‌లో, కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న పథకాలకు రూ.5,41,850.21 కోట్లు కేటాయించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ.4,15,356.25 కోట్లుగా ఉంది. ఇది కాకుండా, ఈ ఆర్థిక సంవత్సరం 2026లో ఆర్థిక లోటు 4.4 శాతంగా ఉంటుందని




అంచనా వేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 4.4 శాతంగా ఉంది. సవరించిన ఆర్థిక బిల్లు 2025ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 35 ప్రభుత్వ సవరణల తర్వాత మంగళవారం(మార్చి 25) లోక్‌సభ ఆర్థిక బిల్లు 2025ను ఆమోదించింది. ఈ సవరణలలో 35 సవరణలు ఉన్నాయి. వీటిలో ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్ను, గూగుల్ పన్నులను నుంచి ఊరట కలగనుంది. దీంతో లోక్‌సభలో ఈ బిల్లు ప్రక్రియ పూర్తయింది. ఈ బిల్లు పన్ను చెల్లింపుదారులకు అపూర్వమైన పన్ను ఉపశమనాన్ని అందిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా అభివర్ణించారు. ఈ బిల్లు మధ్యతరగతి, వ్యాపారాలకు ఉపశమనం కలిగిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. దీని తరువాత, సవరించిన ఆర్థిక బిల్లు 2025 ను రాజ్యసభ కూడా ఆమోదించినట్లయితే, ఈ బిల్లు పూర్తవుతుంది. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో మొత్తం వ్యయం రూ.50.65 లక్షల కోట్లను ప్రతిపాదించారు. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే 7.4 శాతం ఎక్కువ. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం(మార్చి 24) లోక్‌సభలో ముఖ్యమైన పన్ను సంస్కరణల గురించి సూచనప్రాయంగా తెలిపారు. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితిని తొలగించడానికి, ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ రుసుమును రద్దు చేస్తామని ఆమె అన్నారు. దీంతో రూ. లక్ష కోట్ల ఆదాయ నష్టం ఉన్నప్పటికీ, 2025-26లో వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లలో 13.14% వృద్ధి అంచనా వాస్తవికమైనదేనని అన్నారు. ఆన్‌లైన్ ప్రకటనలకు 6 శాతం ఈక్వలైజేషన్ ఫీజును రద్దు చేయనున్నట్లు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత బడ్జెట్‌లో, కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న పథకాలకు రూ.5,41,850.21 కోట్లు కేటాయించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ.4,15,356.25 కోట్లుగా ఉంది. కొన్ని కారణాల వల్ల, 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో వ్యయం పెరిగింది. ఇది కాకుండా, ఈ ఆర్థిక సంవత్సరం 2026లో ఆర్థిక లోటు 4.4 శాతంగా ఉంటుందని అంచనా వేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 4.4 శాతంగా ఉంది. రాబోయే ఆర్థిక సంవత్సరానికి స్థూల దేశీయోత్పత్తి రూ. 3,56,97,923 కోట్లు, ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కంటే 10 శాతం ఎక్కువ. కస్టమ్స్ సుంకంలో హేతుబద్ధమైన మార్పులు దేశంలో తయారీని పెంచుతాయని, ఎగుమతులను పెంచుతాయని, ద్రవ్యోల్బణం నుండి సామాన్యులకు ఉపశమనం కలిగిస్తాయని సీతారామన్ అన్నారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లును తదుపరి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చిస్తామని ఆమె అన్నారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 పై చర్చకు సమాధానమిస్తూ,

# మోడీ సర్కార్ కీలక నిర్ణయం.. వారికి మరింత ఉపశమనం..!






[illegible]

పరిస్థితిలో ప్రభుత్వం గూగుల్, ఫేస్‌బుక్ కంపెనీల నుండి పన్నును తొలగించడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోవలసి ఉంటుంది.. ఆర్థిక బిల్లు-2025కు 59 సవరణల కింద ఏప్రిల్ 1 నుండి ఆన్‌లైన్ ప్రకటనలపై డిజిటల్ పన్నును రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం సోమవారం ప్రతిపాదించింది. ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరుగుతోంది. ఈ చర్య గూగుల్, ఎక్స్, మెటా వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఏప్రిల్ నుండి ఆన్‌లైన్ ప్రకటనలపై విధించే 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనిని గూగుల్ టాక్స్ అని కూడా అంటారు. ఈ నిర్ణయం గూగుల్, మెటా, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో వ్యాపార ప్రకటనలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. భారతదేశం, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు, ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంబంధిత సుంకాలను విధించే ముందు ఈ చర్య తీసుకుంది. భారతదేశం వాణిజ్య వైఖరిలో వశ్యతను చూపించే ప్రయత్నంగా ఈ చర్య తీసుకున్నామని, అమెరికా వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నామని నిపుణులు అంటున్నారు. ఆర్థిక బిల్లు-2025కు 59 సవరణల కింద ఏప్రిల్ 1 నుండి ఆన్‌లైన్ ప్రకటనలపై డిజిటల్ పన్నును రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం సోమవారం ప్రతిపాదించింది. ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరుగుతోంది. ఈ చర్య గూగుల్, ఎక్స్, మెటా వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఏప్రిల్ నుండి ఆన్‌లైన్ ప్రకటనలపై విధించే 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనిని గూగుల్ టాక్స్ అని కూడా అంటారు. ఈ నిర్ణయం గూగుల్, మెటా, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో వ్యాపార ప్రకటనలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. భారతదేశం, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు, ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంబంధిత సుంకాలను విధించే ముందు ఈ చర్య తీసుకుంది. భారతదేశం వాణిజ్య వైఖరిలో వశ్యతను చూపించే ప్రయత్నంగా ఈ చర్య తీసుకున్నామని, అమెరికా వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నామని నిపుణులు అంటున్నారు.

1 / 6

అమెరికన్ టెక్ కంపెనీలపై ఏదైనా దేశం డిజిటల్ పన్ను విధిస్తే, ఏప్రిల్ 2 నుండి వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో ఆర్థిక బిల్లుకు 59 సవరణలను ప్రవేశపెట్టారు. ఈ నిబంధన ఆ సవరణలలో చేర్చారు. 2016 ఆర్థిక చట్టంలో విదేశీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రకటనలపై ఈ లెవీ విధించింది. 2020లో ఈ లెవీ పరిధిని విస్తరించారు. దీనిని అన్ని ఇ-కామర్స్ కంపెనీలకు 2% రేటుతో వర్తింపజేశారు. ఆర్థిక బిల్లు-2025 కు సవరణలను ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్ సభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వం గత సంవత్సరం ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం ఈక్వలైజేషన్ ఫీజును తొలగించింది. కానీ ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం విధిస్తూనే ఉంది. అమెరికన్ టెక్ కంపెనీలపై ఏదైనా దేశం డిజిటల్ పన్ను విధిస్తే, ఏప్రిల్ 2 నుండి వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో ఆర్థిక బిల్లుకు 59 సవరణలను ప్రవేశపెట్టారు. ఈ నిబంధన ఆ సవరణలలో చేర్చారు. 2016 ఆర్థిక చట్టంలో విదేశీ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రకటనలపై ఈ లెవీ విధించింది. 2020లో ఈ లెవీ పరిధిని విస్తరించారు. దీనిని అన్ని ఇ-కామర్స్ కంపెనీలకు 2% రేటుతో వర్తింపజేశారు. ఆర్థిక బిల్లు-2025 కు సవరణలను ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్ సభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వం గత సంవత్సరం ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం ఈక్వలైజేషన్ ఫీజును తొలగించింది. కానీ ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం విధిస్తూనే ఉంది.


2 / 6










గూగుల్, ఫేస్‌బుక్‌లపై పన్ను ఎందుకు తొలగిస్తున్నారు? : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉద్రిక్తతను తగ్గించడానికి భారతదేశం టెక్ కంపెనీలపై పన్నులను తగ్గించబోతోందని భావిస్తున్నారు. అమెరికన్ టెక్ కంపెనీలపై డిజిటల్ పన్నులు విధించే దేశాలపై ఏప్రిల్ 2 నుండి ప్రతీకార సుంకాలను విధిస్తామని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ ప్రకటన తర్వాత, ప్రభుత్వం పన్నును తొలగించడానికి సన్నాహాలు చేస్తోంది.

గూగుల్, ఫేస్‌బుక్‌లపై పన్ను ఎందుకు తొలగిస్తున్నారు? : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉద్రిక్తతను తగ్గించడానికి భారతదేశం టెక్ కంపెనీలపై పన్నులను తగ్గించబోతోందని భావిస్తున్నారు. అమెరికన్ టెక్ కంపెనీలపై డిజిటల్ పన్నులు విధించే దేశాలపై ఏప్రిల్ 2 నుండి ప్రతీకార సుంకాలను విధిస్తామని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ ప్రకటన తర్వాత, ప్రభుత్వం పన్నును తొలగించడానికి సన్నాహాలు చేస్తోంది.

3 / 6

చాలా దేశాలు ఇలాంటి పన్నులు విధిస్తున్నాయి: అమెరికన్ టెక్ కంపెనీలపై పన్నులు విధించిన దేశం భారతదేశం ఒక్కటే కాదు. భారతదేశంతో పాటు, కెనడా, ఫ్రాన్స్ వంటి దేశాలు అమెరికన్ టెక్ కంపెనీల నుండి వార్షికంగా %వి%500 మిలియన్ల పన్ను వసూలు చేస్తాయి. వైట్ హౌస్ నివేదిక ప్రకారం, పన్నుల కారణంగా అమెరికన్ టెక్ కంపెనీలు ప్రతి సంవత్సరం %వి%2 బిలియన్లకు పైగా నష్టపోతున్నాయి.

చాలా దేశాలు ఇలాంటి పన్నులు విధిస్తున్నాయి: అమెరికన్ టెక్ కంపెనీలపై పన్నులు విధించిన దేశం భారతదేశం ఒక్కటే కాదు. భారతదేశంతో పాటు, కెనడా, ఫ్రాన్స్ వంటి దేశాలు అమెరికన్ టెక్ కంపెనీల నుండి వార్షికంగా %వి%500 మిలియన్ల పన్ను వసూలు చేస్తాయి. వైట్ హౌస్ నివేదిక ప్రకారం, పన్నుల కారణంగా అమెరికన్ టెక్ కంపెనీలు ప్రతి సంవత్సరం %వి%2 బిలియన్లకు పైగా నష్టపోతున్నాయి.

4 / 6

భారతదేశం ఇప్పటికే 2 శాతం పన్నును తొలగించింది: గత ఏడాది ఆగస్టు 1న డిజిటల్ కంపెనీలు, ఆన్‌లైన్ విద్యా రంగం, సాఫ్ట్‌వేర్ సేవలపై విధించిన 2 శాతం ఈక్వలైజేషన్ లెవీని భారతదేశం రద్దు చేసింది. 2020 సంవత్సరంలో భారతదేశం రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ ఉన్న అన్ని ఇ-కామర్స్ కంపెనీలపై 2 శాతం సుంకం విధించింది. భారతదేశంలో శాశ్వత భౌతిక ఉనికి లేని కంపెనీలపై ఈ పన్ను విధించింది. అంటే, విదేశాల నుండి భారతదేశంలో పనిచేసే కంపెనీలపై పన్ను విధించింది.

భారతదేశం ఇప్పటికే 2 శాతం పన్నును తొలగించింది: గత ఏడాది ఆగస్టు 1న డిజిటల్ కంపెనీలు, ఆన్‌లైన్ విద్యా రంగం, సాఫ్ట్‌వేర్ సేవలపై విధించిన 2 శాతం ఈక్వలైజేషన్ లెవీని భారతదేశం రద్దు చేసింది. 2020 సంవత్సరంలో భారతదేశం రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ ఉన్న అన్ని ఇ-కామర్స్ కంపెనీలపై 2 శాతం సుంకం విధించింది. భారతదేశంలో శాశ్వత భౌతిక ఉనికి లేని కంపెనీలపై ఈ పన్ను విధించింది. అంటే, విదేశాల నుండి భారతదేశంలో పనిచేసే కంపెనీలపై పన్ను విధించింది.

5 / 6

పన్ను తొలగించడం వల్ల భారత్ నష్టమెంత? :ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 15 వరకు డిజిటల్ ట్యాక్స్ ద్వారా ప్రభుత్వం రూ.3,343 కోట్లు ఆర్జించింది. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం గూగుల్, ఫేస్‌బుక్ కంపెనీల నుండి పన్నును తొలగించడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోవలసి ఉంటుంది.

పన్ను తొలగించడం వల్ల భారత్ నష్టమెంత? :ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 15 వరకు డిజిటల్ ట్యాక్స్ ద్వారా ప్రభుత్వం రూ.3,343 కోట్లు ఆర్జించింది. అటువంటి పరిస్థితిలో ప్రభుత్వం గూగుల్, ఫేస్‌బుక్ కంపెనీల నుండి పన్నును తొలగించడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోవలసి ఉంటుంది.

# ప్రపంచంలో ఆయుర్వేదం, వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటులో పతంజలి కీలక పాత్ర ఏంటి?




బాబా రాందేవ్ కు యోగా గురువుగా ఒక ప్రధాన గుర్తింపు ఉంది. పతంజలి పేరుకు సంబంధం ఉండటంతో ప్రజలు వెంటనే యోగా, ఆయుర్వేదాన్ని స్వీకరించారు. యోగా వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే బాబా రామ్‌దేవ్ పతంజలితో ఆయుర్వేద ప్రయోజనాలను దానికి జోడించారు. అందువల్ల యోగా. 'శ్రీ రామచరితమానస్' రాయడం ద్వారా ప్రతి ఇంటిలోని సామాన్య ప్రజలకు శ్రీరాముని ఆదర్శాలను, ఆయన కథను వ్యాప్తి చేయడానికి మహాకవి తులసీదాస్ శతాబ్దాల క్రితం ఎంతో కృషి చేశారు. 21వ శతాబ్దంలో బాబా రాందేవ్, ఆయన పతంజలి ఆయుర్వేదం యోగా, ఆయుర్వేదం, ఆరోగ్య సంరక్షణ ఆలోచనలను సామాన్య ప్రజలలో చేర్చడంలో ఎంతో కృషి చేస్తున్నారు. నేడు భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక దేశాలలో యోగా, ఆయుర్వేదానికి మరో పేరు 'బాబా రామ్‌దేవ్', 'పతంజలి ఆయుర్వేదం'. 2006 సంవత్సరంలో బాబా రామ్‌దేవ్ ఆచార్య బాలకృష్ణతో కలిసి పతంజలి సంస్థను ప్రారంభించినప్పుడు భారతదేశంలో 800 బిలియన్ల రూపాయల విలువైన భారీ పరిశ్రమను నిర్మిస్తానని ఊహించి ఉండరు.

జీవన విధానాన్ని మార్చిన పతంజలి: పతంజలి ఆయుర్వేద ప్రారంభమైనప్పుడు కంపెనీ 'దివ్య ఫార్మసీ' కింద ప్రధానంగా ఆయుర్వేద మందులను ప్రారంభించింది. దీని తరువాత పతంజలి బ్రాండ్ కింద కంపెనీ దంత్ కాంతి నుండి షాంపూ, సబ్బు వరకు రోజువారీ వినియోగ ఉత్పత్తులను ప్రారంభించింది. ఇందులో దంత్ కాంతి కంపెనీ ప్రధాన ఉత్పత్తిగా గుర్తించింది. భారతీయ మార్కెట్లో లభించే చాలా టూత్‌పేస్టుల అమ్మకాలు కూడా తగ్గడం ప్రారంభించాయి. చాలా కంపెనీలు తమ ప్రసిద్ధ బ్రాండ్ల 'ఆయుర్వేద వెర్షన్‌లను' విడుదల చేయడం ద్వారా మార్కెట్లో కొత్త ఉత్పత్తులను ప్రారంభించాయి. ఈ విధంగా పతంజలి ఉత్పత్తులు ప్రజల జీవితాల్లో ఆయుర్వేదాన్ని చేర్చడంలో సహాయపడ్డాయి. వారి జీవన విధానాన్ని మార్చాయి.

ఆయుర్వేద సూత్రాలను చేరవేయడంలో కీలక పాత్ర: వంటగదిలో ఉండే సుగంధ ద్రవ్యాలు, ధాన్యాలు, ఇతర వస్తువుల ఆరోగ్య ప్రయోజనాల గురించి భారతీయులలో ఇప్పటికే ఒక సాధారణ జ్ఞానం ఉంది. పతంజలి ఆయుర్వేద సూత్రాలను ప్రజలలో వ్యాప్తి చేశారు బాబా రాందేవ్. తన కంపెనీ ఉత్పత్తులు స్వచ్ఛమైన పద్ధతిలో ఉత్పత్తి అవుతున్నాయని ప్రజలకు హామీ ఇచ్చారు. బాబా రాందేవ్ కూడా వీడియో ద్వారా ప్రజలను కంపెనీ ఫ్యాక్టరీకి తీసుకెళ్లారు. అక్కడ జరుగుతున్న ఉత్పత్తుల గురించి వివరించారు.

పతంజలి షాపుల్లో ఆయుర్వేద వైద్యులు: ఇది మాత్రమే కాదు, పతంజలి అనేక మార్కెటింగ్ ప్రమాణాలను కూడా పాటించింది. పతంజలి ఉత్పత్తులను సాధారణ ఉత్పత్తుల మాదిరిగా మాల్స్ లేదా కిరాణా దుకాణాలకు డెలివరీ చేయడానికి బదులుగా, కంపెనీ ప్రారంభంలో 'ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్' ప్రారంభించింది. అదే సమయంలో అనేక పెద్ద దుకాణాలు ఆయుర్వేద వైద్యులను నియమించాయి. వారు ప్రజలను ఉచితంగా పరీక్షించి ఆయుర్వేద చికిత్సను అందించేవారు. వారి చికిత్స కోసం పతంజలి ఉత్పత్తులను అందిస్తారు. దీని వల్ల ప్రజల్లో పతంజలి ఉత్పత్తులపై నమ్మకం ఏర్పడింది.

### ప్రజలు యోగా, ఆయుర్వేదాన్ని ఎందుకు సులభంగా స్వీకరించారు?

బాబా రాందేవ్ కు యోగా గురువుగా ఒక ప్రధాన గుర్తింపు ఉంది. పతంజలి పేరుకు సంబంధం ఉండటంతో ప్రజలు వెంటనే యోగా, ఆయుర్వేదాన్ని స్వీకరించారు. యోగా వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే బాబా రామ్‌దేవ్ పతంజలితో ఆయుర్వేద ప్రయోజనాలను దానికి జోడించారు. అందువల్ల యోగా, ఆయుర్వేదం ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రజల మనస్సులలో ఒక సానుకూల చిత్రం ఏర్పడింది. వారు దానిని వారి వ్యక్తిగత జీవితాలలో స్వీకరించడం ప్రారంభించారు. ఇంతలో ప్రపంచవ్యాప్తంగా యోగా, ఆయుర్వేద ప్రాముఖ్యత పెరగడం ప్రారంభమైంది. జూన్ 21వ తేదీని 'అంతర్జాతీయ యోగా దినోత్సవం'గా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. భారతదేశం,

# అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి విఫలం

**16నెలలుగా తెలంగాణ చౌక్ రోడ్డు పూర్తి చేయలే**

**మంత్రి హోదాలో పైసా పని చేయని ఎమ్మెల్యే**

**నోట్ల సంచులతో ఓట్లు దండుకోవడం అలవాటైంది**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16నెలల కాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. రామగిరి మండలం సెంటనరీకాలనీ తెలంగాణ చౌక్ లో అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపల్లి కాటారం వరకు డీఎంఎఫ్టీ ద్వారా రూ. 300కోట్ల నిధులు మంజూరీ చేయించి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. 70 నుంచి 80శాతం రోడ్లు పనులు పూర్తి కాగా టెన్‌మీటర్స్‌అని కొంత ఏరియా, గ్రామాల్లో సెంటర్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీల పనులు తీసుకురావడంతో 20శాతం పనులు మిగిలిపోయాయని అన్నారు. అయితే తెలంగాణ చౌక్ వద్ద చేపట్టిన కల్వర్టు వద్ద రోడ్డు పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, మంథని ఎమ్మెల్యే ఈ రహదారి గుండానే రాకపోకలు సాగిస్తున్నా పూర్తి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్, సంబంధిత శాఖ ఈఈలతో మాట్లాడితే బిల్లులు రాక పనులు చేయలేకపోతున్నామని చెబుతున్నారని, కనీసం బిల్లులు ఇప్పించి పనులు పూర్తి చేయించకపోవడం సిగ్గు చేటు అన్నారు. 16మాసాల క్రితం శిలాఫలకం వేసిన పనులు పూర్తి చేయకుండా మళ్లీ మంత్రి శిలాఫలకాలు వేస్తున్నాడని, కమాన్‌పూర్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని ఆయన విమర్శించారు. ప్రజలు ఓట్లు వేస్తనే మంత్రి పదవి వచ్చిందనే విషయాన్ని మంథని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. 16నెలలుగా రోడ్డు పూర్తి చేయనందుకు మంథని ఎమ్మెల్యే సిగ్గుపడాలన్నారు.మంత్రి పదవి వచ్చిన తర్వాత 16సార్లు విదేశాలకు వెళ్లిన మంథని ఎమ్మెల్యే రాష్ట్రాన్ని ఇతర దేశాల్లాగే తీర్చిదిద్దుతానని మాట్లాడుతున్నాడని, ముందు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. బుల్లెట్ ప్రూఫ్, నల్ల అద్దాల కార్లతో తిరుగడమంటే ప్రజలను, సమస్యలను చూడకుండా వెళ్లడం కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు.ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి పెద్ద పదవి వస్తే ఆ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు అక్కడి ప్రజలకు మేలు చేసే పనులు చేస్తారని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధ జరుగకపోగా ఒక్క పైసా ప్రజలకు ఉపయోగపడే పని చేయలేదని, 16మాసాల్లో 16మందికి ఉద్యోగ కల్పించకపోగా ఒక్క ఇండస్ట్రీ కూడా స్థాపించే ఆలోచన చేయాలన్నారు. ప్రజల ఓట్లేసి గెలిపిస్తే ఆ ప్రజల కోసం అనునిత్యం పనిచేయాలే కానీ వారిని ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. 16నెలల కాలంలో ఈ రోడ్డు పనులను పూర్తి చేయలేదని, ఓడేడ్ బ్రిడ్జి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. దేశాలు తిరుగుడు మానుకుని ప్రజల సమస్యల గురించి ఆలోచన చేయాలని హితవు పలికారు. ఎన్నికలు వస్తేనే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవడం ఎమ్మెల్యేకు అలవాటు అయిందని, ఆయన నీతిని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఓటు విలువ తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, మన ఓటును మనమే వేసుకోవాలని అన్నారు.మనలో చైతన్యం వస్తే అభివృద్ధి జరుగుతుందని, ఎంతో చైతన్యం ఉన్న రామగిరి మండలం నుంచి నియోజకవర్గంలో మార్పు మొదలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరిచి 40ఏండ్లుగా ఓట్లేసి అధికారం, పదవులు ఇస్తున్న మంథని ప్రజల గురించి ఆలోచన చేయాలని, అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలి

**ఏప్రిల్ 17 నుంచి 30 వరకు అవగాహన కార్యక్రమాలు**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




పెద్దపల్లి

తెలంగాణ ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భూ భారతి చట్టం అమలుపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇంకా నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టంపై తహశీల్దార్‌లు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ భారతి చట్టం గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖలో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందన్నారు. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు నూతన భూ భారతి ఆర్వోఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీనికి సంబంధించిన షెడ్యూలు, వెన్యూ లను తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కనీసం రెండు అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గపరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు , ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

**ఈ నెల 21లోపు లబ్ధిదారుల జాబితా సేకరించాలి**

**వారం రోజుల్లో దరఖాస్తుల తుది పరిశీలన చేయాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




పెద్దపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సంక్షేమం కోసం అమలు చేసే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని, నిబంధనల ప్రకారం ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంపై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ప్రత్యేక ప్రాధాన్యత కేటాయించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద మండలాలు ఎంపిక చేసిన గ్రామాలలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ తయారు చేయాలని అన్నారు. ఏప్రిల్ 21 లోపు ఇందిరమ్మ కమిటీల నుంచి 25 శాతం బఫర్ తో ప్రతి గ్రామానికి, వార్డుకు అలాట్ చేసిన ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారుల జాబితా వివరాలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీల నుంచి సమాచారం రాకపోతే సంబంధిత ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లకు సూచించారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడి ఏప్రిల్ 22 నుంచి ఏప్రిల్ 30 వరకు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని, ఎవరైనా అనర్హులు ఉంటే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. మే 1,2025 న ప్రతి గ్రామంలో అర్హుల జాబితా అతికిస్తామని, జిల్లా ఇంఛార్జి మంత్రి తుది ఆమోదంతో మే 05లోపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలు పంపిణీ మండల కేంద్రాలకు అందించడం జరుగుతుందని అన్నారు. మండలాల వారిగా స్థానిక ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీకి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ కమిటీ లో నుంచి జాబితా తెచ్చుకునే అంశంలో అధికారులు, ఆర్డిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలు రాస్తారోకోలు చేస్తే ఉపేక్షించేది లేదు

**- మంథని ఎస్ఐ డి. రమేష్**




మంథని

అనుమతులు లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే ఉపేక్షించేది లేదని మంథని ఎస్ఐ డి రమేష్ ప్రకటనలో తెలిపారు. ధర్నాలు రాస్తారోకోలు అనుమతి లేకుండా ఎవరైనా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీ నిర్వహించరాదన్నారు. డీజే లకు అనుమతి లేదని, డ్రోన్ కెమెరాలను ఎగరవేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా నిరసనలు, దిష్టిబొమ్మ దగ్ధ%శీ% చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలి......

**- జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి**

పెద్దపల్లి

టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సు కోసం ఈ నెల 29లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1 నుంచి టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ 42 రోజుల సమ్మర్ ట్రైనింగ్ కోర్స్ శిక్షణ పొందేందుకు ఏప్రిల్ 17 నాటికి 18 నుంచి 45 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు, సెకండరీ స్కూల్ సర్టిఫికెట్, లోయర్ గ్రేట్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హులైన అభ్యర్థులు %షష.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ నుంచి దరఖాస్తులను, అడ్మిషన్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 29లోగా ఆయా దరఖాస్తులను ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆమె కోరారు.

## అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ గడువు పొడిగింపు......

**- జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు**

పెద్దపల్లి

అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆన్ లైన్ దరఖాస్తు నమోదుకు ఏప్రిల్ 25 వరకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఆర్మీ రిక్రూట్మెంట్ 2025-26 సంవత్సరానికి అగ్నిపథ్ పథకం కింద అగ్ని వీర్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ గడువును అధికారికంగా ఏప్రిల్ 25 వరకు పొడిగించడం జరిగిందని, అభ్యర్థులు దేశ సేవ చేయడానికి అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఈ గడువు పొడగించారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 25 లోగా www.joinindianarmy.nic.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

## త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు.....

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




పెద్దపల్లి

వేసవి కాలంలో గ్రామల్లో త్రాగునీటి సమస్యతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేసవికాలంలో త్రాగునీటి సరఫరాపై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో ఎక్కడ త్రాగునీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగునీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ధీరోదాత్త వనిత సునీత

ప్రపంచ ప్రజలు అందరూ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూతలానికి క్షేమంగా తిరిగి రావడాన్ని ఆసక్తితో, అచ్చెరువుతో చూశారు. ఆ సమయంలో గూగుల్ ట్రెండ్స్ ప్రకారం సునీతా విలియమ్స్ పేరుతో ఆన్‌లైన్ శోధన 2 మిలియన్లకు చేరుకుంది. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన భారతీయ వారసత్వం కలిగిన రెండవ అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ అనుభవశాలియైన సుప్రసిద్ధ నాసా వ్యోమగామి, మాజీ అమెరికన్ నేవీ కెప్టెన్, అంతర్జాతీయ అంతరిక్ష సంస్థ కమాండర్. ఆమె సెప్టెంబర్ 19, 1965న ఒహాయోలోని యూక్లిడ్‌లో డాక్టర్ దీపక్ పాండ్యా, బోన్నీ పాండ్యా దంపతులకు జన్మించారు. ఆమె తండ్రి దీపక్ పాండ్యా ఒక న్యూరో -అనాటమిస్ట్. ఆయన భారతదేశంలో గుజరాత్ రాష్ట్రంలోని ఝులాసాన్ గ్రామంలో జన్మించాడు. సునీత భర్త మైఖేల్ విలియమ్స్. నీధామ్, మసాచుసెట్స్ ఆమె స్వస్థలం. నీధామ్ హైస్కూల్లో చదువుకుని, 1987లో అమెరికన్ నేవల్ అకాడమీ నుండి ఫిజికల్ సైన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1995లో ఫ్లోరిడా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో పిజి పట్టా పొందారు. అంతరిక్ష యానానికి ప్రసిద్ధి చెందిన విలియమ్స్ ఆశావహులైన వర్తమాన, భవిష్యత్ వ్యోమగాములకు ఒక శక్తివంతమైన ఆదర్శమూర్తిగా నిలిచారు. ప్రజలు భావించినట్లు ఆమె అంతరిక్షంలో ఇరుక్కుపోలేదు లేదా చిక్కుకు పోలేదు అని నాసా స్పష్టం చేసింది. ఆ వ్యోమగాములను రక్షించడానికి అంతరిక్ష సంస్థ అన్ని వేళలా లైఫ్‌బోట్స్‌ను సిద్ధంగా ఉంచింది. అయితే వారిని తిరిగి తీసుకురావడానికి ఏజెన్సీ సరైన సమయం కోసం వేచివుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొమ్మిది నెలలు గడిపి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ క్రూ-9 బృందంతో కలిసి మార్చి 19, బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. ఆమె త్వరలో భారత దేశానికి రానున్నదని ఆమె బంధువు తెలియపరిచారు. సునీతా విలియమ్స్ కెరీర్‌లో మొత్తం 62



# అల్లు అర్జున్‌కి హీరోయిన్ల సమస్య?

పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ ఎవరితో సినిమా చేస్తాడా అనుకుంటే తమిళ దర్శకుడు అట్లీకే ఓటేశాడు. త్రివిక్రమ్ పేరు కూడా వినిపించింది కానీ అట్లీతో ప్రాజెక్ట్ ఉంటుందని ఈ మధ్య అధికారికంగానూ ప్రకటించారు. ఇక్కడివరకు బాగానే ఉంది. కాకపోతే హీరోయిన్లు ఎవరనే దగ్గర డిస్కషన్స్ జరుగుతున్నాయి. బన్నీ-అట్లీ సినిమాని ఇంటర్నేషనల్ లెవల్లో తీయబోతున్నారు. ఈ మేరకు అనౌన్స్ మెంట్ వీడియోలో దీని గురించి హింట్ ఇచ్చేశారు. కాబట్టి బన్నీకి సరిపోయే హీరోయిన్లని తీసుకోవాలి. ప్రస్తుతానికి తెలుగులో పెద్దగా ఆప్షన్స్ కనిపించట్లేదు. అందుకే బాలీవుడ్ వైపు చూస్తున్నారట. ఇప్పుడైతే జాన్వీ కపూర్, దిశా పటానీ పేర్లు వినిపిస్తున్నారు. వీళ్లు కన్ఫర్మా కాదా అనేది ఇంకా డిసైడ్ కాలేదు. కాకపోతే ఎవరి డేట్స్ అందుబాటులో ఉన్నాయనే దానిబట్టి హీరోయిన్లని తీసుకోవాలని అనుకుంటున్నారట. మొత్తంగా అ?ల్లు అర్జున్ సరసన ముగ్గురు భామలు కనిపించబోతున్నారని తెలుస్తోంది. మరి ఆ లక్కీ ఛాన్స్ ఎవరికి దక్కుతుందో చూడాలి.



## బాలే.. అస్సలు బాలేదు..

# ఎన్టీఆర్ ఎందుకు మరీ ఇంత సన్నగా అయ్యారు!?

యంగ్ టైగర్ ఎన్టీఆర్ పాత్ర కోసం తన బాడీని మార్చుకుంటారనే విషయం మనందరికి తెలిసిందే. ముందు బొద్దుగా కనిపించి ఆ తర్వాత సన్నబడ్డారు. కృష్ణవంశీ రూపొందించిన ఎమోషనల్ రివేంజ్ డ్రామా %-%రాఖీ%-% వరకు ఎన్టీఆర్ కాస్త లావుగానే ఉన్నారు. అయితే రాజమౌళితో సినిమా చేయాలంటే బరువు తగ్గాల్సిందేనని కండీషన్ పెట్టడంతో యమదొంగ చిత్రంలో చాలా స్లిమ్‌గా కనిపించి అందరిని ఆశ్చర్యపరిచారు. రభస వరకు ఎన్టీఆర్ అదే బాడీని మెయింటైన్ చేస్తూ వచ్చారు. టెంపర్ నుండి కాస్త పెరగడం మొదు పెట్టారు.జనతాగ్యారేజ్ లో కొంత బొద్దుగా కనిపించిన ఎన్టీఆర్ ఆ తరువాత కొంత తగ్గినట్టు కనిపించారు. ఇక దేవరలో బాగానే ఉన్నారు. కాని ఆ తరువాత ఎన్టీఆర్ ఫిజిక్‌లో డ్రాస్టికల్ ఛేంజ్ కనిపించింది. ఇటీవల ఎన్టీఆర్ ఎప్పుడు కనిపించిన చాలా సన్నగా కనిపిస్తున్నారు. ఎందుకు ఎన్టీఆర్ ఇంత సన్నాగా మారాడు, జూనియర్ ముఖంలో మునుపటి గ్లో కనిపించడం లేదని, ఇలా తగ్గడం ప్రమాదకరం అని వాపోతున్నారు. ప్రశాంత్ నీల్ సినిమా కోసం ఇలా తగ్గాడా అని కొందరు ముచ్చటించుకుంటున్నారు. ఎన్టీఆర్ స్క్రీన్‌పై కనిపిస్తే ఓ సింహంలా ఉంటాడని, అలాంటి ఆయనని మరీ బక్కపలచకగా చూడలేకపోతున్నామని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.దీనిపై కళ్యాణ్ రామ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం కళ్యాణ్ రామ్.. అర్జున్ %ం/శీ% వైజయంతి మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉన్ననేపథ్యంలో ఎన్టీఆర్ ఎందుకు సన్నగా అయ్యారు.. మీరేమైనా ట్రైనింగ్ ఇచ్చారా.. ? అని అడగ్గా.. ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చారు. “ఎన్టీఆర్ ఓ సూపర్ స్టార్. ఇప్పుడు ఆయన పాన్ ఇండియా స్టార్. నేషనల్ లెవల్ కు ఆయన స్థాయి చేరింది. దేశంలోనే టాప్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో సినిమా చేస్తున్నాడు. వాళ్లిద్దరికీ నేను సలహాలు ఇస్తానా..? నేను, తారక్ ఏం చేసినా సినిమా కోసమే..” అంటూ చెప్పుకొచ్చారు. దీంతో ప్రశాంత్ నీల్ సినిమా కోసమే ఎన్టీఆర్ ఇలా మారాడేమో అని అందరు ముచ్చటించుకుంటున్నారు.



# పెద్దిలో నా రోల్ చాలా స్పెషల్

కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించనున్నారు. రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న పెద్ది సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీ షూటింగ్ ఇటీవలే హైదరాబాద్‌లో జరిగింది. ఈ షెడ్యూల్‌లో శివరాజ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ?అమెరికాలో క్యాన్సర్ చికిత్స చేయించుకుని కోలుకున్న తర్వాత షూటింగ్‌కు హాజరయ్యారు. అయితే తెలుగులో మాత్రమే కాకుండా కన్నడలోనూ పలు సినిమాల్లో నటిస్తున్నారాయన. కన్నడ ?స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి నటిస్తోన్న 45 మూవీలో శివరాజ్ కుమార్ కీ రోల్ ప్లే చేస్తున్నారు. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్ శివుడిగా, ఉపేంద్ర యముడిగా, రాజ్ బి శెట్టి మార్కండేయగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సమావేశంలో ఉపేంద్రతో పాటు శివరాజ్‌కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ పెద్ది సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ‘రామ్ చరణ్ పెద్ది మూవీ కోసం 2 రోజులు షూట్ చేశా. ఆ రెండు రోజులు చాలా సరదాగా అనిపించింది. తొలిసారి తెలుగులో మాట్లాడా. డైరెక్టర్ చాలా గుడ్ పర్సన్. నా షాట్‌ను ఆయన అభినందించారు. రామ్ చరణ్ బిహేవియర్ వెరీ గుడ్. ఈ సినిమాలో తొలిసారిగా తెలుగులో డైలాగ్ చెప్పాను. పెద్దిలో నా రోల్ చాలా స్పెషల్. బుచ్చిబాబు స్క్రిప్ట్ చాలా నచ్చింది. నాకు కీమో థెరపీ కంప్లీట్ చేసిన 4 రోజులకే మళ్లీ షూటింగ్ మొదలుపెట్టాను.. టీమ్ అందరూ ఇచ్చిన సపోర్ట్ తోనే షూట్ చేయగలిగాను’ అని అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తుండడంతో బెంగళూరు కప్ ?కొట్టాలని కోరుకుంటున్నారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఈ సాలా కప్ నమ్దే అని శివరాజ్ కుమార్ తన మద్దతు ప్రకటించారు. ఆర్సీబీకి కూడా ఒక్కసారి కప్ కొట్టే ఛాన్స్ ఇవ్వండని కోరారు.



# సోయగాలతో ఊరిస్తున్న రుక్మిణి వసంత్

## ఆ అమ్మాయిని కలిసేందుకు వైజాగ్ వచ్చేవాడిని..

# హీరో నాని స్టన్నింగ్ కామెంట్స్



నేచురల్ స్టార్ నాని నిర్మాతగా, హీరోగా అదరగొడుతున్నాడు. ఆయన లీడ్ రోల్‌లో హిట్ 3 అనే చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీని దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్ సోమవారం రిలీజ్ కాగా, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నేచురల్ నాని తన పర్సనల్ సీక్రెట్స్ బయటపెట్టారు. ‘హిట్- 3’ సినిమా ట్రైలర్? లాంచ్ ఈవెంట్ విశాఖపట్టణం నగరంలో జరగగా, ఈ సందర్భంగా విశాఖతో తనకి ఉన్న అనుబంధాన్ని షేర్ చేసుకున్నారు. నా పెళ్లికి ముందు దాదాపు 15 ఏళ్ల కిందట ఇక్కడికి ఓ అమ్మాయిని కలవడానికి వచ్చేవాడని. తర్వాత ఆ అమ్మాయినే పెళ్లి చేసుకున్నాను. అలా నాకు వైజాగ్?తో స్పెషల్ బాండ్? ఏర్పడింది. అప్పుడైనా, ఇప్పుడైనా వైజాగ్?కు వచ్చింది ప్రేమ కోసమే. వేరే ఎక్కడికి వెళ్లినా నన్ను వాళ్లు అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ, వైజాగ్ వచ్చినప్పుడు మాత్రం అల్లుడిలాగే చూస్తారు అంటూ నాని తన భార్య, వైజాగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక హిట్ 3 చిత్రం బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రం కాగా, ఈ సినిమాకి నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించారు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110